GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

మండల / నియోజక వర్గం /
జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఏజెంట్లు కావలెను

కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.

అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.

GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
Spot Speed NEWS
epaper,www.tmedia.net.in YouTube facebook

సంపుటి : 7 | సంచిక : 209 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | సోమవారం 20-01-2025 | పేజీలు : 3

## గత ప్రభుత్వ విధ్వంసంపై

# చింతించొద్దు



- మోదీ, చంద్రబాబు నాయకత్వంలో ప్రగతి
- కేంద్ర హోం మంత్రి అమిత్ షా



**టి మీడియా, జనవరి 19, అమరావతి :**
ఎన్నికల్లో అనూహ్య విజయం అందించిన అందరికీ ధన్యవాదాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలిపారు. ప్రకృతి విపత్తుల సమయంలో ఎన్డీఆర్ఎఫ్ సేవలు అనిర్వచనమని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఏ విధంగా ధ్వంసం చేసిందో అందరికీ తెలిసిందేనని పేర్కొన్నారు. అప్పటి సర్కార్ చేసిన ధ్వంసం మానవ విపత్తుకు సంబంధించిందని, వాటి నుంచి రక్షించేందుకు ఎన్డీయే వచ్చిందని అమిత్?షా వివరించారు. కృష్ణా జిల్లా కొండపావులూరులో ఎన్డీఆర్ఎఫ్ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న ఆయన రాష్ట్రాభివృద్ధిపై కీలక ప్రసంగం చేశారు.

గత ప్రభుత్వం హయాంలో జరిగిన విధ్వంసం గురించి చింతించవద్దని అమిత్ షా పేర్కొన్నారు. మోదీ, చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో మూడింతల ప్రగతి సాధిస్తామని చెప్పారు. ఆర్నెళ్లలో ఏపీకి రూ.3 లక్షల కోట్ల విలువైన సహకారం అందించామని, విశాఖ ఉక్కుకు రూ.11,440 కోట్లు ప్రకటించినట్లు తెలిపారు. ఆంధ్రుల ఆత్మగౌరవంతో ముడిపడిన విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ముందుకు తీసుకెళ్తామని అమిత్ షా స్పష్టం చేశారు.గత ప్రభుత్వం రాజధాని అమరావతిని బుట్టదాఖలు చేసింది. హడ్కో ద్వారా అమరావతికి రూ.27,000ల కోట్ల సాయం అందిస్తున్నాం. ఏపీకి జీవనాడి అయిన పోలవరంపై చంద్రబాబుతో చర్చించాను. 2028లోపు ఆంధ్రప్రదేశ్ మొత్తం పోలవరం ద్వారా నీళ్లు పారిస్తాం. ఏపీ అభివృద్ధి కోసం చంద్రబాబుకు మోదీ అండదండలు ఉన్నాయి. విశాఖలో రూ.2 లక్షల కోట్ల విలువైన గ్రీన్ హైడ్రోజన్ పెట్టుబడులు రానున్నాయి. విశాఖ రైల్వేజోన్‌ను కూడా పట్టాలెక్కించాం' అని అమిత్ షా వ్యాఖ్యానించారు.విపత్తుల వేళ ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని చూస్తే ప్రజలు నిశ్చింతగా ఉన్నారు. విదేశాల్లోనూ ఎన్డీఆర్ఎఫ్ సేవలు అందిస్తుంది. నేపాల్, తుర్కియే తదితర దేశాల్లో ఎన్డీఆర్ఎఫ్ సేవలు అందించింది. ఎన్డీఆర్ఎఫ్ సేవలను ఇతర దేశాల నేతలూ ప్రశంసించారు.
ఐదు రాష్ట్రాలకు శిక్షణ ఇచ్చేలా రాష్ట్రంలో ఎన్డీఆర్ఎఫ్ ప్రాంగణాన్ని ఏర్పాటు చేశామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఎన్డీఆర్ఎఫ్, ఎన్ఐడీఎం ప్రాంగణాలకు 50 ఎకరాలు భూమి కేటాయించామని చెప్పారు. వాటిని పూర్తి చేసిన కేంద్రానికి అభినందనలు తెలిపారు. ఏ విపత్తు వచ్చినా మొదట గుర్తొచ్చేది జాతీయ విపత్తు ప్రతిస్పందన దళమేనని వెల్లడించారు. విదేశాల్లోనూ ఎన్డీఆర్ఎఫ్ సేవలు అందించినట్లు వివరించారు. జపాన్, నేపాల్, తుర్కియేలో ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు వారు సేవలు అందించారని గుర్తుచేశారు. రాష్ట్ర యంత్రాంగం పరిష్కరించలేని సమస్యలను ఎన్డీఆర్ఎఫ్ పరిష్కరించిందని ముఖ్యమంత్రి అన్నారు.దేశంలోని సమస్యల పరిష్కారానికి అమిత్ షా పట్టుదలతో కష్టపడుతున్నారు. శాంతిభద్రతలు కాపాడటంలో ఆయన వినూత్నంగా పనిచేస్తున్నారు. కొన్నిసార్లు అమిత్ షా పనితీరు చూస్తే నాకు అసూయ కలుగుతుంది. అన్ని విషయాల్లోనూ కేంద్ర హోం మంత్రి వినూత్నంగా ఆలోచిస్తారు. ఏపీ పునర్నిర్మాణంలో వినూత్నంగా ఆలోచించాలని అమిత్ షా సూచించారు' అని చంద్రబాబు వెల్లడించారు.3 శాతం స్ట్రైక్‌రేట్‌తో ఆంధ్రప్రదేశ్?లో విజయం సాధించాం. ఏపీకి రూ.10 లక్షల కోట్లు అప్పు. ఎన్నికల సమయానికి రాష్ట్రం వెంటిలేటర్‌పై ఉంది. కేంద్ర ఆక్సిజన్ ఇవ్వడంతో ఏపీ వెంటిలేటర్ స్థితి నుంచి బయటపడింది. వెంటిలేటర్ నుంచి బయటపడ్డాం ఇంకా కోలుకోలేదు. అమరావతికి రూ.15,000ల కోట్లు ఇచ్చారు ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయి. కేంద్రం మార్గదర్శకంలో పోలవరం డయాఫ్రం పనులు కొనసాగుతున్నాయి.

**2027 నాటికి పోలవరం పూర్తి : చంద్రబాబు**

**విశాఖ ఉక్కుకు రూ.11,440 కోట్ల ఆర్థికసాయం చేసి ప్రాణం పోశారని చంద్రబాబు వివరించారు. ఇటీవల విశాఖ రైల్వేజోన్‌కు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారని చెప్పారు. దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు కేంద్రం మద్దతు ఇంకా కావాలని, గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రధాని కలలను సాకారం చేసేందుకు అందరం కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోనూ విజన్-2047 లక్ష్యంగా ముందుకెళు న్నామని అన్నారు. 2047 నాటికి ప్రపంచంలో భారత్ అగ్రస్థానంలో ఉంటుందన్నారు. సమస్యలపై లోతుగా సమీక్ష చేసి అమిత్ షా పరిష్కరిస్తారని ఆయన సారథ్యంలో దేశంలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని సీఎం వ్యాఖ్యానించారు.**

**లక్షల మంది ప్రాణాలు కాపాడారు :** ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది లక్షల మంది ప్రాణాలు కాపాడారని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొనియాడారు. మనుషులతో పాటు మూగజీవాల ప్రాణాలనూ రక్షించిందని చెప్పారు. ఇప్పటి వరకు వారు 18,000లకు పైగా రెస్క్యూ ఆపరేషన్లు నిర్వహించినట్లు వివరించారు. విజయవాడ వరదల్లో ఎన్డీఆర్ఎఫ్ అందించిన సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్డీఆర్ఎఫ్, ఎన్ఐడీఎం ప్రాజెక్టులకు భూమి కేటాయించిన చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. స్టీల్‌ప్లాంట్‌కు సహాయం ప్రకటించినందుకు, అదేవిధంగా గత ఆర్నెళ్లలో రాష్ట్రానికి కేంద్రానికి అందించిన సహాయానికి థ్యాంక్స్ చెబుతున్నట్లు పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

---

## హైదరాబాద్‌కు

# పెట్టుబడుల పంట

### రూ.450 కోట్లతో విశ్వనగరంలో ఐటీ పార్క్




**టి మీడియా, జనవరి 19, హైద్రాబాద్ బ్యూరో:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగపూర్ పర్యటనలో భాగంగా హైదరాబాద్‌లో రూ.450 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు క్యాపిటల్ ల్యాండ్ సంస్థ ముందుకొచ్చింది. సీఎం సారథ్యంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సింగపూర్‌లో మూడో రోజు పర్యటిస్తోంది. అందులో భాగంగా క్యాపిటల్ ల్యాండ్ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సహా రాష్ట్ర బృందం సమావేశమైంది.అనంతరం పెట్టుబడులకు ముందుకొచ్చినట్లు క్యాపిటల్ ల్యాండ్ ప్రకటించింది. ఈ మేరకు సంస్థ హైదరాబాద్‌లో రూ.450 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దాంతో నగరంలో లక్ష చదరపు అడుగల విస్తీర్ణంలో ఐటీ పార్క్‌ను క్యాపిటల్ ల్యాండ్ నిర్మించనుంది. గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు, బ్లూ-చిప్ కంపెనీల డిమాండ్?కు అనుగుణంగా ఈ కొత్త ప్రాజెక్టును చేపట్టనుంది. హైదరాబాద్?లోని ప్రముఖ బిజినెస్ పార్కులైన ఇంటర్నేషనల్ టెక్ పార్క్ హైదరాబాద్, ఎవ్యాన్స్ హైదరాబాద్, సైబర్ పెరల్ వంటివి క్యాపిటల్ ల్యాండ్ నిర్మించినవే.వ్యాపార వృద్ధిలో హైదరాబాద్ దూసుకెళ్తోంది : హైదరాబాద్‌లో ఈ ఏడాది అందుబాటులోకి తెచ్చే విధంగా 25 మెగా వాట్ల డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ఇప్పటికే క్యాపిటల్ ల్యాండ్ ప్రకటించింది. ఇంటర్నేషనల్ టెక్ పార్క్ హైదరాబాద్ రెండో దశ నిర్మాణాన్ని ఈ ఏడాది ప్రారంభించి 2028కి పూర్తి చేసేలా ప్రణాళిక చేస్తోంది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ ప్రగతి శీల విధానాలతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వ్యాపార వృద్ధిలో హైదరాబాద్ దూసుకెళ్తోందని క్యాపిటల్ ల్యాండ్ ప్రతినిధులు తెలిపారు. బిజినెస్ హబ్‌గా హైదరాబాద్ స్థానాన్ని మరింత బలోపేతం చేయడంలో ఈ నిర్ణయం ఒక మైలురాయి కానుందని వివరించారు.

---

## ఢిల్లీ బరిలో..

# 719 మంది అభ్యర్థులు

### కేజ్రీవాల్ స్థానంలో అత్యధికంగా పోటీ



**టీ మీడియా,జనవరి19,న్యూఢిల్లీ:**
దేశ రాజధాని ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు 719 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఆప్ అధిపతి, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పోటీ చేస్తున్న న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి అత్యధిక సంఖ్యలో పోటీ చేస్తున్నారు. మొత్తం 1,040 నామినేషన్లు దాఖలయ్యాయి. ఉప సంహరణ గడువు తర్వాత 981 నామినేషన్లను ఎన్నికల అధికారులు పరిశీలించారు. స్క్రూటినీ తర్వాత 477 నామినేషన్లను తిరస్కరించారు. దీంతో 719 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.కాగా, ఇద్దరు ఢిల్లీ మాజీ సీఎంల కుమారులైన బీజేపీకి చెందిన పర్వేష్ వర్మ (సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు), కాంగ్రెస్‌కు చెందిన సందీప్ దీక్షిత్ (షీలా దీక్షిత్ కుమారుడు) న్యూఢిల్లీ స్థానంలో అరవింద్ కేజ్రీవాల్‌తో తలపడుతున్నారు. అయితే ఈ స్థానం నుంచి అత్యధికంగా అభ్యర్థులు పోటీలో ఉన్నారు. గరిష్టంగా నామినేషన్లు దాఖలయ్యాయి. మొత్తం 29 మంది అభ్యర్థులు 40 నామినేషన్లు దాఖలు చేశారు. చివరకు 23 మంది పోటీలో నిలిచారు.మరోవైపు పటేల్ నగర్, కస్తూర్బా నగర్ స్థానాల్లో అత్యల్పంగా 5 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. ఫిబ్రవరి 5న ఢిల్లీలో ఒకే దశలో పోలింగ్ జరుగనున్నది. ఫిబ్రవరి 8న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారు.

---


## రైతులతో చర్చలకు కేంద్రం రెడీ

### ట్రీట్‌మెంట్‌కు జగ్జీత్ సింగ్ అంగీకారం

---

# భారత రాజ్యంతో పోరాటం

### రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై కేసు నమోదు



**టీ మీడియా,జనవరి19,న్యూఢిల్లీ:**
కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై మరో కేసు నమోదైంది. 'భారత రాజ్యంతో పోరాటం' అని ఆయన వ్యాఖ్యానించడంపై అస్సాం రాజధాని గౌహతికి చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు చేశాడు. దేశంలో అశాంతి, వేర్పాటువాద భావాలను రాహుల్ గాంధీ రేకిస్తున్నారని ఆరోపించాడు. ఈ నేపథ్యంలో పలు సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదైంది. జనవరి 15న ఢిల్లీలోని కోట్లా రోడ్డులో కాంగ్రెస్ పార్టీ కొత్త ప్రధాన కార్యాలయం ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడారు. 'బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రతి సంస్థను స్వాధీనం చేసుకున్నాయి. మేం ఇప్పుడు బీజేపీ, ఆర్ఎస్ఎస్‌తోపాటు భారత రాజ్యంతో పోరాడుతున్నాం' అని అన్నారు.కాగా, రాహుల్ గాంధీ అన్న ఈ వ్యాఖ్యలపై పెద్ద దుమారం చెలరేగింది. అస్సాం రాజధాని గౌహతికి చెందిన మోంజిత్ చెటియా దీనిపై ఫిర్యాదు చేశాడు. రాహుల్ గాంధీ తన వ్యాఖ్యలతో దేశంలో అశాంతి, వేర్పాటువాద భావాలను రేకెత్తిస్తున్నారని ఆరోపించాడు. శాంతి భద్రతలు, జాతీయ భద్రతకు తీవ్రమైన ముప్పు కలిగించేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీంతో గౌహతిలోని పాన్ బజార్ పోలీస్ స్టేషన్‌లో రాహుల్ గాంధీపై కేసు నమోదైంది. దేశ సార్వభౌమత్వం, ఐక్యత, సమగ్రతను ప్రమాదంలో పడేసే చర్యలకు ఆయన పాల్పడినట్లు అందులో ఆరోపించారు. రాహుల్ గాంధీపై నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

---

## మహాకుంభ మేళాలో

# అగ్ని ప్రమాదం

పరుగులు తీసిన భక్తులు..!

3లో..

---

ఆత్మీయాంజలి



శ్రీ మారెడ్డి వెంకటనర్సయ్య గారు
(మరణం: ది.10-01-2025 శుక్రవారం (ముక్కోటి ఏకాదశి))

నాన్న మీ మాట స్వచ్ఛం.. మీ మనస్సు నవనీతం... మీ అనురాగం మాకు వరం...
మీ మంచితనం మాకు ఆదర్శం... ధన్యమైన మీ జీవితం మాకు ప్రేరణ...
మీ అడుగుజాడలే మాకు వెలుగు బాటలు... మీ ఆకస్మిక మరణం మాకు తీరని లోటు...
మీ ఆత్మ శాంతికై మౌనంగా అంజలి ఘటిస్తున్నాం.

భార్య: స్వర్గీయ మారెడ్డి రాధమ్మ

కుమారులు - కోడళ్ళు
మారెడ్డి సీతారామయ్య - మాధురి..
మారెడ్డి నాగేశ్వరరావు - ఉమామహేశ్వరి..
మారెడ్డి వీరయ్య - సుధారాణి..

మనుమలు, మనుమరాండ్రు
జాహ్నవి, అనన్య
ఝాన్సిని, భరత్‌రాజ్
జస్మిత, గౌరవ్

మరియు బంధుమిత్రులు

H.No: 15-13-82, TDP ఆఫీసు ఎదురుగా, బ్యాంక్ కాలనీ, ఖమ్మం. సెల్: 9440386699

# సందర్శకులున్నారు, సదుపాయాలెవి..?

- నిర్లక్ష్య నీడలో హంసలదీవి
- ప్రవేశరుసుం వసూలు




**టి మీడియా, జనవరి 19, కృష్ణా :**
సహజసిద్ధ ప్రకృతి సోయగాలు, పుణ్యక్షేత్రాల వైభవం, ఎక్కడా చూడని అరుదైన జీవజాలం, కృష్ణానది సముద్రంలో కలిసే పరమ పవిత్ర సాగర సంగమం ఇవి పర్యాటకుల మనసును దోచే హంసలదీవి ప్రత్యేకతలు. సముద్రుడి అలల సవ్వడులు కృష్ణానది పరవళ్లతో సందడి చేసే ఈ ప్రాంతంలో సందర్శకులకు మాత్రం కనీస సౌకర్యాలు కరువయ్యాయి.హంసలదీవి ప్రత్యేకతలు : ఉరుకుల పరుగుల జీవితం నుంచి కాసేపు సేదతీరేందుకు జనాలు పర్యాటక ప్రాంతాలకు తరలివెళ్తున్నారు. కృష్ణా జిల్లాలోని హంసలదీవి తీరం అనేక ప్రత్యేకతలతో జిల్లాతో పాటు చుట్టూ పక్కల ప్రాంతాల పర్యాటకులను ఆకర్షిస్తోంది. కృష్ణా వన్యప్రాణి అభయారణ్యం పరిధిలో ఉండటంతో పచ్చటి మడ అడవులు, బుడిబుడి అడుగుల తాబేళు ,, ఎర్రటి పీతలు, నేలపై ఆడుకునే మొప్పడాయ చేపలు, నక్కలు, రకరకాల పక్షులు ఇలా ఒకటేమిటి సమస్త జీవరాశి ఇక్కడ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. తీరప్రాంతంలో పకృతి సౌందర్యానికి, ఆహ్లాదానికి ఎంతో మంది తన్మయులవుతున్నారు. అందుకే ఎక్కడెక్కడి నుంచో ఇక్కడికి వచ్చి సేదతీరుతున్నారు.

**పర్యాటకుల ఇక్కట్లు**
కోడూరు మండలంలోని హంసలదీవి, పాలకాయతిప్ప గ్రామాల సమీపంలో జీవవైవిధ్యంతో కూడిన కృష్ణా వన్యప్రాణి అభయారణ్యం విస్తరించి ఉంది. ఇక్కడ బావురు పిల్లి, గుంట నక్క, నీటి కుక్క, డాల్ఫిన్లు వంటి అరుదైన జీవజాల సంచారం పర్యాటకులకు కనువిందు చేస్తోంది. గతంలో సాగరసంగమ ప్రాంతంలో పలు చిత్రాలు, సీరియల్స్, షార్ట్‌ఫిల్మ్‌ల చిత్రీకరణలూ చేపట్టారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో రోడ్ల నిర్మాణాలను చేపట్టకపోవడంతో అవనిగడ్డ నుంచి కోడూరు వరకు రహదారి గుంతలమయంగా మారి పర్యాటకులు ఇక్కడకు వచ్చేందుకు వెనకడుగు వేస్తున్నారు.

**కనీస వసతులు లేక ఇబ్బందులు**
హంసల దీవి బీచ్‌లోకి ప్రవేశానికి కృష్ణావన్యప్రాణి అభయారణ్యం అధికారులు పెద్దలకు 20 రూపాయలు, చిన్నారులకు 10, టూ వీలర్‌కు 20, కార్లకు 40 రూపాయల చొప్పున వసూలు చేయడంపై పర్యాటకులు మండిపడుతున్నారు. బీచ్ సమీపంలో కనీసం తాగునీరు, అల్పాహారం వంటి వసతులు లేక ఇబ్బందులు పడుతున్నట్లు చెబుతున్నారు. బీచ్‌లో స్నానమాచరించిన అనంతరం దుస్తులు మార్చుకునేందుకు తగిన ఏర్పాట్లు లేవని మహిళలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తీరం ఒడ్డున కృష్ణా వన్యప్రాణి అభయారణ్యంలో ఏర్పాటు చేసిన పర్యావరణ విజ్ఞాన కేంద్రం గురించి వివరించే వారే లేరంటున్నారు. బీచ్‌లో ప్రవేశ రుసుం నిలిపివేసి తగిన వసతులు కల్పించాలని సందర్శకులు కోరుతున్నారు. కూటమి ప్రభుత్వం హంసలదీవి బీచ్‌పై దృష్టి సారించి కనీస సౌకర్యాలు కల్పిస్తే పర్యాటకుల సంఖ్య పెరిగే అవకాశముంటుందని స్థానికులు చెబుతున్నారు.

# మెడికల్ కాలేజీలో మరో దారుణం

- ఎంబీబీఎస్ విద్యార్థి సూసైడ్!



**టి మీడియా, జనవరి 19, నెల్లిమర్ల:**
మరో వైద్య విద్యా కుసుమం నేల రాలింది. ఎన్నో ఆశలతో ఎంబీబీఎస్ చదివేందుకు వచ్చిన ఆ విద్యార్థి.. తోటి విద్యార్థులంతా పరీక్షల్లో పాసైతే తాను మాత్రం సెకండియర్ పరీక్షల్లో ఫెయిల్ అయ్యానని తీవ్ర మనస్తాపం చెందాడు. అంతే మానసికంగా కుంగిపోయిన ఆతడు పరుగుల మందు తాగి తనువు చాలించాడు. ఈ విషాద ఘటన విజయనగరం జిల్లా నెల్లిమర్ల మిమ్స్ మెడికల్ కాలేజీలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే..విజయనగరం జిల్లా నెల్లిమర్ల మిమ్స్ మెడికల్ కాలేజీకి చెందిన అటుకూరి సాయి మణిదీప్ (24) అనే విద్యార్థి.. ఎంబీబీఎస్ చదువుతున్నాడు. విద్యార్థి సాయి మణిదీప్ స్వస్థలం పశ్చిమగోదావరి జిల్లా నిడదవోలు. కాలేజీ వసతిగృహంలోని తన గదిలో తలుపులు బిగించుకున్న సాయి మణిదీప్ ఎంతకూ తలుపులు తీయకపోవడంతో తోటి విద్యార్థులంతా ఆందోళన చెందారు. ఆ తర్వాత తలుపులు పగలగొట్టి చూసేసరికి సాయిమణిదీప్ అపస్మారక స్థితిలో పడి ఉండటం గుర్తించారు. వెంటనే మిమ్స్ యాజమాన్యానికి సమాచారం అందించి, ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే అతడు మృతి చెందినట్లు ధృవీకరించారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసుకులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు.నెల్లిమర్ల మిమ్స్ మెడికల్ కాలేజీలో సాయిమణిదీప్ రెండో ఏడాది ఎంబీబీఎస్ పరీక్ష ఫెయిల్ అయ్యాడని, దీంతో మానసికంగా ఆందోళనకు గురైనట్లు ఎస్ఐ తెలిపారు. పరీక్షలో ఫెయిల్ అయిన తానుతప్ప తోటి విద్యార్థులంతా చదువు పూర్తి చేసి వెళ్లిపోతారని మృతుడు సాయి మణిదీప్ తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో అతడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. విద్యార్థి మృతదేహాన్ని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించామని, దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసధికారి ఒకరు తెలిపారు. దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.

# ఆక్వా బిజినెస్‌లో సూపర్ సక్సెస్

- రాష్ట్రపతి చేతుల మీదుగా సత్కారం



**టి మీడియా, జనవరి 19, ఢిల్లీ :**
మహారాష్ట్రకు చెందిన ఓ గిరిజన యువకుడు చేపల వ్యాపారంలో రాణిస్తున్నాడు. సంప్రదాయ వ్యవసాయంతో పాటు సాంకేతికతను ఉపయోగించి చేపల వ్యాపారంలో అదరగొడుతున్నాడు. యోహాన్ అరవింద్ గావిత్ అనే గిరిజన రైతు ప్రస్తుతం యావత్ దేశం దృష్టిని ఆకర్షించాడు.నందుర్బార్ గిరిజనుల ప్రాబల్యం ఉన్న జిల్లా. ఇక్కడ ప్రధాన వృత్తి వ్యవసాయం. మిరప, మొక్కజొన్న, గోధుమ, మినుములు, పత్తి వంటి పంటలను రైతులు ఎక్కువగా పండిస్తారు. అయితే కొందరు రైతులు వ్యవసాయంతో పాటు కోళ్లు, మేకలు, పాల వ్యాపారాన్ని చేస్తుంటారు.

**8ఏళ్ల కిందట వ్యాపారం ప్రారంభం**
అయితే నందుర్బార్ జిల్లాలోని నవాపుర్ తాలూకాలోని భాద్రేకు చెందిన యోహాన్ అరవింద్ గావిత్ ఎనిమిదేళ్ల క్రితం తన సంప్రదాయ వ్యవసాయంతో పాటు చేపల పెంపకం వ్యాపారాన్ని ప్రారంభించాడు. మత్స్య వ్యాపారాన్ని ప్రోత్సహించేందుకు ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కింద ప్రభుత్వం నుంచి 60 శాతం సబ్సిడీ పొందాడు. ఈ పథకం నుంచి అతడికి 18 బోనుల ఏర్పాటుకు సుమారు రూ.32.40 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ ఆర్థిక సాయాన్ని సక్రమంగా వినియోగించుకుని గావిత్ తన గ్రామంలోని సరస్సులో చేపల పెంపకం ప్రారంభించాడు. అందులో విజయం సాధించాడు. చేపల వ్యాపారంలో గావిత్ సాధించిన విజయాలకు గుర్తింపుగా దేశ రాజధాని దిల్లీలో గణతంత్ర దినోత్సవం నాడు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనను సత్కరించనున్నారు.

**ఆర్థికంగా లాభపడ్డ గావిత్**
గావిత్ చేపల వ్యాపారం వల్ల ఆర్థికంగా లాభపడ్డాడు. అంతేకాకుండా తన చేపల చెరువులో చేప పిల్లలను పెంచి రైతులకు సరఫరా చేస్తున్నాడు. అలాగే తోటి రైతులకు చేపల పెంపకానికి సంబంధించిన సలహాలు ఇస్తున్నాడు. గావిత్ ప్రోత్సహంతో భాద్రే, సమీప గ్రామాల రైతులు చేపల వ్యాపారం వైపు మొగ్గు చూపి సత్ఫలితాలను సాధిస్తున్నారు.

**దేశవ్యాప్తంగా గుర్తింపు** యోహాన్ గావిత్ చేపల వ్యాపారంలో సాధించిన విజయాలు రాష్ట్రస్థాయిలోనే కాకుండా కేంద్ర ప్రభుత్వ స్థాయిలో కూడా ప్రశంసలు అందుకున్నాయి. మహారాష్ట్ర రాష్ట్ర మత్స్య శాఖ జాయింట్ కమీషనర్ ఈ ప్రాజెక్టును పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వానికి నివేదికను సమర్పించారు. ఈ నివేదికలో ప్రాజెక్ట్ విజయవంతమైందని పేర్కొన్నారు. దీంతో రిపబ్లిక్ డే రోజు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము యువరైతు గావిత్?ను సన్మానించనున్నారు. కాగా, ఇటీవలే కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్, జిల్లా కలెక్టర్ మిట్టాలి సేథీ కూడా ప్రాజెక్టును సందర్శించి యోహాన్ గావిత్?పై ప్రశంసలు కురిపించారు.

**యోహాన్ గావిత్ హర్షం** రాష్ట్రపతి నుంచి ఆహ్వానం అందడంపై యోహాన్ గావిత్, అతడి భార్య యశోద సంతోషం వ్యక్తం చేశారు. "ఇది మాకు గౌరవం మాత్రమే కాదు మా గ్రామానికి గర్వకారణం కూడా. ప్రభుత్వ రాయితీని సక్రమంగా వినియోగించుకోవడం ద్వారా వ్యాపారాన్ని నిర్మించి కుటుంబ ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని నిరూపించాం" అని యోహాన్ గావిత్ పేర్కొన్నాడు.




## సదా మీ సేవలో షార్ట్ ఫిలిం ఆవిష్కరణ

**టీ మీడియా,జనవరి 19,గోదావరిఖని :**
యువతకు స్ఫూర్తినిచ్చే సందేశాత్మక చిత్రాలను నిర్మించడం అభినందనీయమని గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ పేర్కొన్నారు.పల్లవి చరణం మీడియా క్రియేషన్ బ్యానర్ పై రామగుండంకు చెందిన డైరెక్టర్ మొదుంపల్లి రామస్వామి ఆధ్వర్యంలో నిర్మించిన సదా మీ సేవలో షార్ట్ ఫిలిం ను ఆదివారం గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ తన కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ...యువతకు స్ఫూర్తినిచ్చే సందేశాత్మక చిత్రాలను నిర్మించడం అభినందనీయం అన్నారు. డైరెక్టర్ మోదుంపల్లి రామస్వామిని వారి చిత్ర బృందాల్ని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో రిపోర్టర్ కంది నాగరాజు,శ్రీలత, రామలింగం,భూమయ్య, కార్తీక్,తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**టీ మీడియా,జనవరి19,సింగరేణి(కారేపల్లి):**

ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ స్కూల్‌లో 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సింగరేణి ఏకలవ్య మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తన్నీరు నాగేశ్వరరావు తెలిపారు. ఫిబ్రవరి 16వ తేదీవరకు ఆన్‌లైన్ దరఖాస్తులు సమర్పించవచ్చన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గల 23 ఏకలవ్య పాఠశాలలలో 1380 ఖాళీలకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించి ప్రవేశ పరీక్ష నిర్వహించి దానిలో వచ్చిన మార్కులు ఆధారంగా రిజర్వేషన్ పాటిస్తూ విద్యార్థుల ఎంపిక జరుగుతుందన్నారు. దరఖాస్తులను టీఎస్ఈఎంఆర్ఎస్.తెలంగాణ.జీవోవీ.ఇన్ చేసుకోవచ్చన్నారు. గిరిజన, తల్లిదండ్రులు లేని, దివ్యాంగులైన తల్లిదండ్రులు గల విద్యార్థులు ఐదవ తరగతి చదివి ఉండి మార్చి 2025 నాటికి 10 నుంచి 13 ఏండ్ల లోపు వయస్సు ఉండి ఉండాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల సంవత్సర ఆదాయం పట్టణ ప్రాంతం రూ.2లక్షలు, గ్రామీణ ప్రాంతం వారి ఆధాయం రూ. 1.50 లక్షలు లోపు ఉండాలన్నారు. మార్చి 16 న ప్రవేశపరీక్ష ఉంటుందని తెలిపారు. పరీక్షా రుసుం రూ.100 ఉంటుందని తెలిపారు. సింగరేణి ఏకలవ్య స్కూల్ 6వ తరగతిలో 30 మందికి బాలికలకు, 30 మంది బాలురకు ఖాళీలు ఉన్నాయన్నారు. ఆసక్తిగల వారు ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న విహెచ్ఆర్ ఫౌండేషన్

- చిన్నారుల చదువుకు ఆర్థిక సహాయం



**టీ మీడియా,జనవరి 19,గోదావరిఖని :**
రామగుండం నియోజకవర్గం 40 వ డివిజన్,గాంధీనగర్ పరిధిలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త బండారి సంతోష్, కుటుంబానికి భవిష్యత్తులో వారి పిల్లల చదువుకు అండగా ఉంటానని వ్యాల్ల హరీష్ రెడ్డి ప్రకటించారు.అన్నట్టుగానే ఈ సంవత్సరం వారి చదువుల నిమిత్తం 30,000/- రూపాయల ఆర్థిక సాయన్ని ఆదివారం విహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ 40 వ డివిజన్ అధ్యక్షులు చల్లా రవీందర్ రెడ్డి చేతుల మీదుగా మృతుడు బండారి సంతోష్ కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా చల్లా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ...కష్టాల్లో ఉన్న కార్యకర్తలకు భరోసానిస్తూ,వెంటనే స్పందిస్తూ,ఎంతటి సాయన్నైన చేయడానికి ముందుకు వస్తున్న విహెచ్ఆర్ ఫౌండేషన్, రామగుండం నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు,పేద ప్రజలకు కానీ రానున్న రోజుల్లో,ఏ కష్టం ఉన్న హరీష్ రెడ్డి ముందుంటారని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా 40 డివిజన్ ప్రజలందరి తరపున హరీష్ రెడ్డి కి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విహెచ్ఆర్ ఫౌండేషన్ 40 వ డివిజన్ ఇంచార్జ్ సిగిరి తిరుపతి, ఫౌండేషన్ సభ్యులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న విహెచ్ఆర్ ఫౌండేషన్

- చిన్నారుల చదువుకు ఆర్థిక సహాయం

**టీ మీడియా,జనవరి 19,గోదావరిఖని :**
రామగుండం నియోజకవర్గం 40 వ డివిజన్,గాంధీనగర్ పరిధిలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త బండారి సంతోష్, కుటుంబానికి భవిష్యత్తులో వారి పిల్లల చదువుకు అండగా ఉంటానని వ్యాల్ల హరీష్ రెడ్డి ప్రకటించారు.అన్నట్టుగానే ఈ సంవత్సరం వారి చదువుల నిమిత్తం 30,000/- రూపాయల ఆర్థిక సాయన్ని ఆదివారం విహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ 40 వ డివిజన్ అధ్యక్షులు చల్లా రవీందర్ రెడ్డి చేతుల మీదుగా మృతుడు బండారి సంతోష్ కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా చల్లా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ...కష్టాల్లో ఉన్న కార్యకర్తలకు భరోసానిస్తూ,వెంటనే స్పందిస్తూ,ఎంతటి సాయన్నైన చేయడానికి ముందుకు వస్తున్న విహెచ్ఆర్ ఫౌండేషన్, రామగుండం నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు,పేద ప్రజలకు కానీ రానున్న రోజుల్లో,ఏ కష్టం ఉన్న హరీష్ రెడ్డి ముందుంటారని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా 40 డివిజన్ ప్రజలందరి తరపున హరీష్ రెడ్డి కి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విహెచ్ఆర్ ఫౌండేషన్ 40 వ డివిజన్ ఇంచార్జ్ సిగిరి తిరుపతి, ఫౌండేషన్ సభ్యులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కాలనీవాసులు పాల్గొన్నారు.



## చర్చికి ఐదు లక్షల నిధులు

- ఎమ్మెల్యే శ్రీహరి

**టీ మీడియా ,జనవరి 19, ఆత్మకూరు :**

ఖానాపూర్ చర్చి అభివృద్ధికి రూపాయలు ఐదు లక్షలు మంజూరు. టిపిసిసి అధికార ప్రతినిధి గీతా కార్మిక డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ఆత్మకూర్కుల మతాల చిచ్చు పెడుతూ దేశాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలు కొనసాగుతున్నాయని, కాంగ్రెస్ పార్టీ దేశంలో, తెలంగాణ రాష్ట్రంలో కుల మతాలకు కలుపుకొని అతీతంగా పాలన కొనసాగుతుందని మతసామరస్యాన్ని పెంపొందిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు వెళుతుందని టిపిసిసి అధికార ప్రతినిధి, గీతా కార్మిక డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ గారు అన్నారు. ఆదివారం ఆత్మకూరు మునిసిపాలిటీ పరిధిలోని ఖానాపూర్ ఎంబి ఏరుషాలేం చర్చి 40వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఖానాపూర్ చర్చి అభివృద్ధి కోసం మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి రూపాయలు ఐదు లక్షల నిధులను మంజూరు చేసినట్లు వెల్లడించారు. అలాగే చర్చి ప్రాంగణంలో తన సొంత నిధులతో బండలను వేయిస్తానని నాగరాజు గౌడ్ గారు ప్రకటించారు. సుమన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించి ప్రపంచశాంతి కోసం ప్రార్థనలను నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు ప్రేమయ్య, వేణుగోపాల్, చెన్నయ్య, బాబు, ఏలియా, రవీందర్, భగవంతు, గడ్డం శ్రీకాంత్ దేవరాజు, వంశీ, క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ, రామ మందిరం కలిసి పనిచేసే అవకాశం

- టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు



**టి మీడియా, జనవరి 19, అయోధ్య:**
శ్రీరామచంద్రునికి తిరుమల వెంకటేశ్వర స్వామి తరఫున టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయం వద్దకు చేరుకున్న ఆయనకు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ బృందం స్వాగతం పలికారు. అనంతరం మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా వెళ్లి శ్రీరాముడికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అర్చకులు టీటీడీ బృందానికి ఆశీర్వాదం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఆలయ సందర్శన గొప్ప అనుభూతిని, ఆనందాన్ని కలిగించిందని బీఆర్ నాయుడు తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రతి సంవత్సరం ఈ సంప్రదాయం కొనసాగిస్తామని చెప్పారు. అదేవిధంగా వెంకటేశ్వరస్వామికి కూడా అయోధ్య నుంచి భవిష్యత్?లో వస్త్రాలు సమర్పించే అవకాశం ఉందన్నారు. అలాగే ఇక్కడ టీటీడీ దేవాలయాల నిర్మాణానికి ఆలోచిస్తున్నామని వివరించారు. చంద్రబాబు దేశంలోని అన్ని రాష్ట్రాల రాజధానులు, ముఖ్య ప్రాంతాల్లో టీటీడీ టెంపుల్స్ నిర్మాణానికి ఇప్పటికే సూచనలు చేశారని పేర్కొన్నారు. అయోధ్యలో బాలాజీ దేవాలయ నిర్మాణానికి భూమిని కేటాయించాల్సిందిగా ఇక్కడి ప్రభుత్వాన్ని కోరతామని బీఆర్ నాయుడు వెల్లడించారు. ఈ ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, హెచ్ డీపీపీ సెక్రటరీ శ్రీరామ్ రఘునాథ్, శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు అధికారులు పాల్గొన్నారు.అనంతరం బీఆర్ నాయుడు రామ జన్మభూమి ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్?ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఇరువురు పలు విషయాలపై చర్చించారు. భవిష్యత్?లో తిరుమల తిరుపతి దేవస్థానం, అయోధ్య రామ మందిరం కలిసి పని చేయడం వంటి అంశాలపై చర్చలు జరిపారు.

# కాంగ్రెస్లోకి బిఆర్ఎస్ నాయకులు

- కండువా కప్పి ఆహ్వానించిన డిప్యూటీ సీఎం



**టీ మీడియా,జనవరి19,మధిర :**
నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి గట్టి షాక్ ఎదురైంది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధికి ఆకర్షితులై ఎర్రుపాలెం మండలంలోని 31 గ్రామ పంచాయతీల నుంచి బీఆర్ఎస్ మండల, గ్రామస్థాయి నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి ఆదివారం సాయంత్రం ఎర్రుపాలెం మండలం సకినవీడు గ్రామంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చావ రామకృష్ణ, మాజీ ఎంపీపీ చావా అరుణ, బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు పంబి సాంబశివరావు, వైస్ ఎంపీపీ రామకోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మలుపురి శ్రీనివాస్, మువ్వ స్వప్న తదితరుల ఆధ్వర్యంలో వందల మంది బిఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాగద్వేషాలు లేకుండా మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవడానికి అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అవకాశం వచ్చే విధంగా ఈ ఎన్నికల్లో ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గెలిపించిన మధిర ప్రజల రుణం తీర్చుకోవడానికి నియోజకవర్గంలో ఏమి అభివృద్ధి చేయాలో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. మధిర నియోజకవర్గ ప్రజలు తలెత్తుకుని తిరిగే విధంగా రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు నిర్వహిస్తానని చెప్పారు. నాగార్జునసాగర్ టెయిలెండ్ థర్డ్ జోన్ లో ఉన్న ఎర్రుపాలెం వ్యవసాయ భూములను రెండో జోన్లోకి తీసుకువచ్చానని, త్వరలో ఆ పనులకు టెండర్ పిలువనున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో ఎర్రుపాలెం, మధిర మండలంలోని కొన్ని గ్రామాలు, సత్తుపల్లి నియోజకవర్గంలో ఉన్న మరి కొన్ని గ్రామాలకు సాగర్ జలాలు అందించడానికి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. మధిరలో పాల విప్లవం తీసుకురావడానికి ఇందిరమ్మ డెయిరీని అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. మధిరలో రానున్న పాల విప్లవంతో ఈ నియోజకవర్గ దేశంలోనే ఆదర్శంగా నిలువబోతుందని వెల్లడించారు. నియోజకవర్గంలోని మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇప్పించడానికి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు,


## జెకేసిటి వాలిబాల్ టోర్ని

- 2025 విజేతగా వేగితోట



**టీ.మీడియా.జనవరి19.చింతూరు:**
అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు డివిజన్ కేంద్రంలో క్రీడలను ప్రోత్సాహించాలి క్రీడలలలో గ్రామీణ యువకులు రానించాలి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ముఖ్యద్దేశంతో ఏజెన్సీలో యువతను ప్రోత్సహిస్తూ జమాల్ ఖాన్ చారిటీబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సహాయ సహకారలు అందిస్తూన్న చైర్మన్ జమాల్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడలలో భాగంగా చింతూరు సంతపాకాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్లో డివిజన్ నుండి 28 జట్లు పాల్గొనగా ప్రథమ స్థానం లో వేగితోట,ద్వితీయ స్థానం చొప్పల్లి టీమ్ లు విజేతలుగా నిలిచాయి. ఎంతో హెూరా హెూరిగా సాగిన ఫైనల్ మ్యాచ్ లో మొదటి సెట్ ను వేగితోట 25 చొపల్లి 23 రెండో సెట్ అంతే హెూరా హెూరిగా చివరివరకు పోరాడుతు ఆడిన వేగితోట- చొప్పల్లి మధ్య ఉత్కంట భరింతంగా సాగిన రెండో సెట్ ను 30-28 తేడాతో వేగితోట కైవసం చేసుకుని ట్రోఫీ విజేతగా నిలిచింది. ఫైనల్ కు చేరుకుని విజేతలగా మరియు రన్నర్ టీమ్ లకు అభినందనలు తెలిపారు ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్.

## మాల కమిటీ మండల అధ్యక్షులుగా ఉల్లోజి రమేష్

**టీ.మీడియా,జనవరి 19, కామేపల్లి :**

కామేపల్లి మండల మాల కమిటీ గౌరవ అధ్యక్షులుగా కామేపల్లికి చెందిన అంతోటి అచ్చయ్య ఎన్నికయ్యారు.ఆదివారం కొత్తలింగాల లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో యూనిటీ ఆఫ్ మాల కామేపల్లి మండల కమిటీ సమావేశం అంతోటి అచ్చయ్య,కాశీ మల్ల శాంతయ్య అధ్యక్షతన నిర్వహించారు.సమావేశంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.అధ్యక్షులుగా ఉల్లోజి రమేష్,ఉపాధ్యక్షులుగా కన్నమాల వెంకన్న,దారా సుందర్ రావు,దార్ల కృష్ణంరాజు,ఉబ్బని నాగార్జున,ప్రధాన కార్యదర్శిగా దారా బెంజిమెన్,కోశాధికారిగా కల్లేపల్లి అన్వేష్,సహాయ కార్యదర్శులుగా మాలపోలు గోపికృష్ణ,బియ్యని వినయ్ కుమార్,తలారి శామ్యూల్, మంచాల వెంకన్న,కాశీ మల్ల కళ్యాణ చక్రవర్తి ఎన్నికయ్యారు. అదేవిధంగా కార్యవర్గ సభ్యులుగా గోరంట్ల రాములు,అల్లి రాజేష్, కొర్లపాటి బాలరాజు,గంపల నరేష్, బొందల వెంకట పాల్, గోరంట్ల రాంబాబు,కొప్పుల వీరయ్య,పుందూరి హరికృష్ణ, ముప్పాల రాము ఎన్నిక కావడం జరిగింది.సంఘ అభివృద్ధికి,లక్ష సాధనకు సైనికుల్లా పనిచేస్తామని ఈ సందర్భంగా నూతన కమిటీ స్పష్టం చేసింది.

## ఐఎన్‌టియుసీ సంఘంలోకి పాలేరు నియోజకవర్గ
# మిషన్ భగీరథ కార్మికులు చేరిక



**టీ.మీడియా,జనవరి 19, ఖమ్మం :** స్థానిక పొంగులేటి క్యాంప్‌లో జరిగిన ఐఎన్‌టియుసీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు అధ్యక్షతన రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురి దయాకర్ రెడ్డి సమక్షంలో పాలేరు నియోజకవర్గ పరిధిలో సిఐటియు మరియు బీఆర్ఎస్‌కెవి నుండి మిషన్ భగీరథ కార్మికులు ఐఎన్‌టియుసీ సంఘంలో జాయిన్ అవ్వడం జరిగింది. పల్లా మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గ పరిధిలో ఉన్న మిషన్ భగీరథ కార్మికులు ఈరోజు క్యాంప్ కార్యాలయం ఖమ్మం నందు ఐఎన్‌టియుసీ సంఘంలోకి 50 మంది కార్మికులు జాయిన్ కావడం జరిగింది. అట్టి కార్యక్రమంలో ఐఎన్‌టియుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పమ్మి వెంకటేశ్వరరావు, ఐఎన్‌టియుసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పాషా, ఐఎన్‌టియుసీ ఖమ్మం నగర అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు, ఐఎన్‌టియుసీ నగర వైస్ ప్రెసిడెంట్ పజల్, ఐఎన్‌టియుసీ నగర వర్కింగ్ ప్రెసిడెంట్ కెంబసర్తి నాగేశ్వరరావు, ఐఎన్‌టియుసీ మిషన్ భగీరథ జిల్లా అధ్యక్షులు వేల్పుల అనంత రాములు, ప్రధాన కార్యదర్శి అనుబోతు బాలకృష్ణ, జిల్లా ట్రెజరీ చిత్తారు రాజబాబు , సహాయ కార్యదర్శి కోపూరి నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కంచ పోగు ఉపేందర్ వైరా సబ్ డివిజన్ అధ్యక్షులు పర్స రవి, కల్లూరు సబ్ డివిజన్ అధ్యక్షులు మేకల తిరుపతిరావు మొదలగు కార్మిక సోదరులు పాల్గొనడం జరిగింది.

# గ్రామసభల ద్వారా అర్హుల జాబితా

- పర్యాటకం అభివృద్ధి ద్వారా యువతకు ఉపాధి
- ఉప ముఖ్యమంత్రి, భట్టి విక్రమార్క

**టీ మీడియా,జనవరి19,ఎర్రుపాలెం( ఖమ్మం):**

మండల అభివృద్ధికి పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎర్రుపాలెం మండలంలో పర్యటించి పలు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల ప్రారంభోత్సవాలు చేసారు.ఎర్రుపాలెం మండలం నరసింహాపురంలో 7 లక్షలతో అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణానికి, బుచ్చిరెడ్డిపాలెం లో 12 లక్షలతో, బనిగండ్లపాడులో 19.25 లక్షలతో చేపట్టిన అంతర్గత సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసి, బనిగండ్లపాడులో కోటి 56 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, బనిగండ్లపాడు ఆసుపత్రి భవనం నిర్మించుకున్నామని, నేడు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మండలంలో బనిగండ్లపాడును ముఖ్య కూడలిగా మారుస్తున్నామని, కట్టలేరుపై బ్రిడ్జి, మధిర నుంచి డైరెక్ట్ లింక్ రోడ్డు ఏర్పాటు, మైలవరం రహదారి, ఎర్రుపాలెం రోడ్డు విస్తరణ వంటి కార్యక్రమాల ద్వారా బనిగండ్లపాడు అభివృద్ధి చెందుతుందని అన్నారు. బనిగండ్లపాడు ఆసుపత్రిలో ఇంకనూ ఏమేం కావాలో ప్రణాళిక తయారు చేసే సమర్పించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఆసుపత్రి పక్కన ఉన్న జూనియర్ కళాశాల భవనం శిథిలావస్థకు చేరుకుందని, నిధులు మంజూరు చేసి పూర్వ వైభవం తీసుకు వస్తామని, ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. ఎర్రుపాలెం మండల కేంద్రంలో మరో 50 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. 2 ఆసుపత్రులు మండల ప్రజలకు సేవలు అందిస్తాయని డిప్యూటీ సీఎం అన్నారు. విద్యా పరంగా మండల అభివృద్ధికి అవసరమైన కార్యాచరణ పకడ్బందీగా అమలు చేస్తామని అన్నారు.ఎర్రుపాలెం మండలంలో ఉన్న ఆహ్లాదకరమైన పరిస్థితులు వాతావరణాన్ని ఆస్తి లాగా వాడుకొని పర్యాటకంగా ఈ ప్రాంత అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేశామని, జమలాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద ఏకో పార్క్, ఇనిద్రమ్మ చెరువు, పేట చెరువు వద్ద పర్యాటక ప్రాజెక్టులుగా రాబోతున్నాయని అన్నారు. పర్యాటకంగా ఎర్రుపాలెం మండలం అభివృద్ధి చేయడం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా వివిధ పర్యాటకులు ఇక్కడికి వచ్చి సమయం గడుపుతారని, స్థానిక



యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని అన్నారు. జనవరి 26 నుంచి వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎటువంటి షరతులు లేకుండా ఎకరాకు 12 వేలు చొప్పున రైతు భరోసా సహాయం అందిస్తామని, గ్రామసభలు నిర్వహించి ప్రజల సమక్షంలోనే అర్హుల ఎంపిక జరుగుతుందని, ఎవరైనా అర్హుల పేర్లు రాకపోతే గ్రామ సభలో చెబితే అక్కడే లబ్ధిదారుల జాబితాలో పేర్లు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందుతుందని, గ్రామాలలో మాత్రమే అర్హుల జాబితా తయారవుతుందని, ప్రజలకు ఎటువంటి అపోహలు ఉండాల్సిన అవసరం లేదని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి నిష్పక్షపాతంగా అర్హులను ఎంపిక చేసి పథకం అమలు చేస్తామని అన్నారు. ప్రజాపాలన లో ప్రజా ప్రభుత్వం ప్రజల సమక్షంలోనే నిర్ణయాలు వుంటాయని డిప్యూటీ సీఎం తెలిపారు.అనంతరం 48 లక్షలతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, పెదగోపవరం గోదామును ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. తక్కెళ్ళపాడు గ్రామంలో 13.50 లక్షలతో, సఖినవీడు గ్రామంలో 9.20 లక్షలతో చేపట్టిన అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, డిపిఓ ఆశాలత, పీఆర్ ఇఇ వెంకటరెడ్డి, ఎర్రుపాలెం తహసీల్దార్ ఉషా శారద, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## గంగానదిలో ఘోర ప్రమాదం

- బోటు బోల్తా.. పలువురు గల్లంతు..

**టీ మీడియా,జనవరి19, కతిహార్:**

బీహార్‌లోని కతిహార్ జిల్లాలో గంగా నదిలో ఆదివారం ఉదయం పెను ప్రమాదం జరిగింది. జార?ండ్‌లోని గోలాఘాట్ నుంచి సక్రి గాలికి వెళ్తున్న పడవ నది మధ్యలో బోల్తా పడింది. పడవలో దాదాపు 18 మంది ఉన్నట్టుగా తెలిసింది. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు ఓ చిన్నారి సహా ముగ్గురు మృతి చెందారని సమాచారం. నలుగురిని రక్షించగా, మరో నలుగురు గల్లంతయ్యారు. అందిన సమాచారం ప్రకారం.. ఆదివారం ఉదయం 8:30 గంటల ప్రాంతంలో గోలాఘాట్ నుంచి సక్రి గాలికి డింగీ బోటు బయలుదేరింది. నది మధ్యలో కరెంట్ రావడంతో బోటు బ్యాలెన్స్ తప్పి బోల్తా పడింది. ప్రమాదం జరగడంతో ప్రయాణికుల్లో భయాందోళన నెలకొంది. కొంతమంది ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకున్నారు.సమాచారం అందుకున్న వెంటనే స్థానికులు, అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. సహాయక చర్యల కోసం డైవర్లను రంగంలోకి దించారు. ఇప్పటి వరకు ఓ చిన్నారి సహా మూడు మృతదేహాలు లభ్యమయ్యాయి. నలుగురిని సురక్షితంగా రక్షించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స కొనసాగిస్తున్నారు. గల్లంతైన నలుగురి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.బోటులో కెపాసిటీ కంటే ఎక్కువ మంది ఉన్నారని, దీంతో బోటు బ్యాలెన్స్ కోల్పోయిందని స్థానికులు చెబుతున్నారు. ఈ విషయంపై యంత్రాంగం విచారణ జరుపుతోంది. ఈ ఘటన బోట్ల భద్రత, ఓవర్‌లోడింగ్ సమస్యలపై తీవ్ర ప్రశ్నలను లేవనెత్తింది.

## ప్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌లో ప్రెస్ క్లబ్ విజయం

- క్రీడలతో ఒత్తిడిని జయించవచ్చు
- ఎస్సై ఎన్.రాజారాం

**టీ మీడియా,జనవరి19,సింగరేణి(కారేపల్లి):**





కారేపల్లి జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో ప్రెస్‌క్లబ్, పోలీస్ జట్ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్‌లో ప్రెస్ క్లబ్ జట్టు విజయం సాధించింది. అంబేద్కర్‌యూత్ ఆధ్వర్యంలో కారేపల్లి, కామేపల్లి మండలాల స్థాయి క్రికెట్ పోటీలు జరుగుతున్నాయి. ఈసందర్భంగా అంబేద్కర్ యూత్ ప్రెస్, పోలీస్ జట్లకు క్రికెట్ మ్యాచ్‌ను నిర్వహించింది. ఇరు జట్లు ఉత్సహంగా ఆటలో పాల్గొని తమ జట్టు విజయం కోసం శ్రమటోడ్చారు. అంతకు ముందు ప్రెస్ టీం కెప్టెన్ పాలిక శ్రీను, పోలీస్ టీం కెప్టెన్ ఎస్సై ఎన్.రాజారాంలు టాస్ వేసి ఆటను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వృత్తి పరంగా రెండు విభాగాలు ఎంతో వత్తిడితో కూడుకున్నవన్నారు. క్రీడలతో ఎంతటి ఒత్తిడిన్కైనా జయించవచ్చున్నారు. యువత తమ దృష్టి చేడు వ్యసనాల నుండి దృష్టి మరలించి తమ కేరియర్‌పై దృష్టి పెట్టాలన్నారు. జీవితంలో ఒత్తిడిని జయిస్తే విజయం దరి చేరుతుందన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భూక్యా తిలక్‌కిషోర్, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు కే.వెంకటేశ్వర్లు, అంబేద్కర్ యూత్ నాయకులు ఆదెర్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులతో చర్చలకు కేంద్రం రెడీ

## ట్రీట్‌మెంట్‌కు జగ్జీత్ సింగ్ అంగీకారం

## ఫిబ్రవరి 14న రావాలని ప్రతిపాదన

**టి మీడియా, జనవరి 19, ఢిల్లీ :**

పంజాబ్, హరియాణా రాష్ట్రాల సరిహద్దుల్లోని ఖనౌరీ, శంభు ప్రాంతాల్లో ఆందోళనలు కొనసాగిస్తున్న రైతు నేతలు ఫిబ్రవరి 14న చండీగఢ్ వేదికగా చర్చలకు రావాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ ప్రకటన వెలువడిన వెంటనే కేంద్రంతో చర్చల్లో చురుగ్గా పాల్గొనేందుకు వైద్యసాయం పొందాలని జగ్జీత్ సింగ్ దల్లేవాల్‌ను మిగతా రైతునేతలు కోరారు. 54 రోజులుగా నిరవధిక నిరాహార దీక్ష చేస్తూ తీవ్రంగా నీరసించిపోయిన దల్లేవాల్ వైద్యసాయం పొందేందుకు అంగీకరించారు. అయితే పంటలకు కనీస మద్దతు ధరపై కేంద్రం నుంచి లీగల్ గ్యారెంటీ వచ్చేవరకు జగ్జీత్ సింగ్ ఆమరణ నిరాహార దీక్ష ముగించరని మరో రైతు నేత సుఖ్‌జీత్ సింగ్ హర్దోజ్?హండే పేర్కొన్నారు. అంతకుముందు జాయింట్ సెక్రటరీ హోదాలోని అధికారి ప్రియా రంజన్ సారథ్యంలో కేంద్ర ప్రతినిధుల బృందం ఖనౌరీ వద్ద దల్లేవాల్‌తో పాటు సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చాల







ప్రతినిధులతో సమావేశమైంది. అనంతరం రైతు నేతలు దల్లేవాల్‌ను ట్రీట్‌మెంట్ తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రతినిధులు బృందం కూడా చికిత్స తీసుకోవాలని, అప్పుడే ఫిబ్రవరిలో జరిగే సమావేశానికి హాజరు కాగలరని చెప్పింది. ఈ మేరకు తాము జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ఆరోగ్యం గురించి వాకబు చేశామని, అనంతరం నిరసన చేస్తున్న రైతు సంఘాల ప్రతినిధులతో భేటీ అయ్యామని ప్రియా రంజన్ తెలిపారు.ఇదిలా ఉండగా, కేంద్రం నుంచి కొన్ని ప్రతిపాదనలు అందాయని, వాటిపై తాము చర్చించాల్సి ఉందని రైతు నేతలు తెలిపారు. మరోవైపు శనివారం జరిగిన మూడు రైతు సంఘాల సమావేశం అసంపూర్తిగా ముగిసింది.

## చిన్ననాటి స్నేహితురాలి కి ఆర్ధిక సహాయం

**టీ మీడియా,జనవరి 19,గోదావరిఖని :**



శారద విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులు,ఆదివారం 8 ఇంక్లైన్ కాలనీలో నివాసం ఉంటున్న చిన్ననాటి స్నేహితురాలు హసీనా వాళ్ళ భర్తని కోల్పోయిన సందర్భంలో తన ఆర్థిక స్థితి బాగా లేని కారణంగా తనకు చిన్ననాటి స్నేహితులందరు కలిసి ఆర్థిక సహాయం 30,000/- రూపాయలు తనకు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ గడమల్ల వరలక్ష్మి,ఆకుల శైలజ,మహమ్మద్ అలీ తదితరులు పాల్గొనడం జరిగింది.

## బ్రహ్మంగారి ఆలయ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

**టీ మీడియా,జనవరి19,సింగరేణి(కారేపల్లి):**



కారేపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రారంభానికి వైరా ఎమ్మెల్యేకు మాలోత్ రాందాస్ నాయక్‌ను అలయ కమిటీ ఆహ్వానించింది. ఆదివారం వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ ఇంటికి వెళ్ళి ఆయనకు ప్రారంభోత్సవ ఆహ్వానాన్ని అందజేశారు.మార్చి 2న పోతూలిరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో శ్రీగోవిందమాంబ సమేత బ్రహ్మం గారి విగ్రహాలతో పాటు ధ్వజ స్తంభప్రతిష్టను నిర్వహించనున్నారు. ఆహ్వాన పత్రం అందించిన వారిలో ఆలయ కమిటీ అధ్యక్షకార్యదర్శులు తుమ్మోజు రాంమ్మూర్తి, వేములూరి కోటాచారి, పోలోజు రామాచారి, కల్లూరి నాగాచారి, గుండోజు బ్రహ్మాచారి, సంగు నాగేశ్వరరావు, మోజేపల్లి వాసుదేవచారి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**టీ మీడియా,జనవరి19,సింగరేణి(కారేపల్లి):**

కారేపల్లి మండలం మాజీ ఎంపీటీసీ బానోత్ లాల్ నాయక్ తండ్రి బానోత్ దేవ్లానాయక్ ఆనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ మాజీ ఎంపీటీసీ లాలునాయక్‌ను ఫోన్‌లో ఆదివారం పరామర్శించారు. దేవ్లానాయక్ కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. దేవ్లానాయక్ కుటుంబాన్ని జీవన్‌లాల్ యూవసేన రాష్ట్ర నాయకులు అజ్మీర వీరన్న పరామర్శించారు.

## క్రికెట్ విజేతగా అంబేద్కర్ యూత్

**టీ మీడియా,జనవరి19,సింగరేణి(కారేపల్లి):**



అంబేద్కర్ యువజన సంఘం యూత్ ఆధ్వర్యంలో కారేపల్లిలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో అంబేద్కర్ యూత్ జట్టు విజయం సాధించింది. ఆదివారం ఫైనల్ మ్యాచ్లో కారేపల్లి అంబేద్కర్ నగర్ యూత్, కారేపల్లి -ఏ జట్లు తలపడగా.. తొలుత బ్యాటింగ్ చేసిన అంబేద్కర్ యూత్ జట్టు నిర్ణీత 8 ఓవర్లలో 49 పరుగులు చేసింది. 50 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కారేపల్లి -ఏ జట్టు 8 వికెట్లు కోల్పోయింది. నాలుగు బంతుల్లో నాలుగు పరుగులు చేయాల్సి ఉండగా, నిర్ణీత సమయానికి బ్యాట్ మ్యాన్లు క్రీడా మైదానంలోకి రాకపోవడంతో ఎంపైర్లు కారేపల్లి%-%ఏ జట్టును 46 పరుగుల వద్ద ఆల్ అవుట్‌గా ప్రకటించి, అంబేద్కర్ యూత్ జట్టు గెలిచినట్లు ప్రకటించారు. దీంతో టోర్నమెంట్ విజేతగా కారేపల్లి అంబేద్కర్ నగర్ యూత్ జట్టు, రన్నర్‌గా కారేపల్లి -ఏ జట్టు నిలిచింది.

## లబ్ధిదారుల ఎంపిక గ్రామసభలోనే నిర్వహించాలి

- ఆదివాసి గిరిజన సంఘం

**టీ మీడియా,జనవరి19,సింగరేణి(కారేపల్లి):**



ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక గ్రామసభలలో నిర్వహించాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు డిమాండ్ చేశారు. ఆదివారం కారేపల్లి మండలం ఎర్రబోడులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాపాలనలో ఇండ్లకు, రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకున్న వారి పేర్లు అధికారులు నిర్వహిస్తున్న సర్వే జాబితాలో లేక పోవటం బాధ్యత రహిత్యమన్నారు. జరిగిన తప్పిదాన్ని సవరించి దరఖాస్తులు లేకున్నా సర్వే నిర్వహించి అర్హులకు ప్రభుత్వ పథకాలు అందించాలన్నారు. 10 ఏండ్లుగా పేదలకు రేషన్‌కార్డులు ఇవ్వలేదని, లబ్ధిదారుల ఎంపికను రేషన్ కార్డులతో ముడి పెట్టకుండా చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు కరపటి సీతారాములు, కల్తి రామచంద్రు, కుర్సం శ్రీను, పూనెం బాబు, చరప వీరస్వామి, కరపటి లక్ష్మయ్య, ఈసం వెంకన్న, పాయం ఎర్రయ్య పాల్గొన్నారు.



## 21 నుండి లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభలు

**టీ మీడియా,జనవరి19,సింగరేణి(కారేపల్లి):**

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్‌కార్డుల లబ్ధిదారుల ఎంపికకు ఈనెల 21వ తేది నుండి మూడు రోజుల పాటు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా సహకార అధికారి జీ.గంగాధర్ తెలిపారు. ఆదివారం గ్రామసభల నిర్వాహణపై ఎంపీడీవో కార్యాలయంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ మండలంలోని 41 గ్రామపంచాయతీలలో 21,22,23 తేదిలలో తప్పని సరిగా గ్రామసభలు నిర్వహించి దరఖాస్తుదారుల జాబితాను ప్రకటించాలన్నారు. లబ్ధిదారులను ఎంపికను గ్రామసభలో ప్రకటించాల్సి ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో సురేందర్, తహసీల్ధార్ సంపత్‌కుమార్, ఎస్సై ఎన్.రాజారాం, ఏవో బీ.అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ నోట్ల కలకలం

**టీ మీడియా,జనవరి19, గాంధారి:**



కామారెడ్డి జిల్లా గాంధారి మండలం చద్మల్‌తండాలో నకిలీ 500 రూపాయల నోట్లు కలకలం రేపాయి. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చద్మల్‌తండాలో ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా లక్ష్మమ్మ ఆలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. ఆలయ అభివృద్ధికి భక్తులు పెద్ద మొత్తంలో కానుకలు, వివరాలు సమర్పిస్తారు. ఆ డబ్బులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తండాలో అవసరం ఉన్న వారికి వడ్డీకి ఇస్తారు. కమిటీలోని ఓ బాధ్యుడు ఉత్సవాల అనంతరం వడ్డీకి ఇచ్చి, తిరిగి జాతర సందర్భంగా వాటిని తీసుకుంటాడు.సుమారు రూ.కోటి వరకు ఆలయ డబ్బులు ఉన్నట్లు సమాచారం. ఈ ఏడాది కూడా జాతర అనంతరం డబ్బులను తండాలో అవసరం ఉన్న పలువురికి వడ్డీకి ఇచ్చారు. ప్రతి ఐదు వందల నోట్ల కట్టలో మూడు, నాలుగు నకిలీ నోట్లు ఉన్నట్లు కొందరు గుర్తించారు. ఈ విషయమై పలువురు బాధితులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. కాగా తండాలోని పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది.

## మైనార్టీ గురుకుల పాఠశాలలో ఏసీబీ దాడులు

**టీ మీడియా,జనవరి19, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:**



భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఇల్లందు మైనారిటీ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణ,అటెండర్ ను రామకృష్ణని పట్టుకున్న ఏసీబీ అధికారులుఅదే పాఠశాలలో అవుట్ సోర్సింగ్ టీచర్ వద్ద రూ.2000/- లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్న ఏసీబీ అధికారులు.అవుట్ సోర్సింగ్ టీచర్ జీతం ఇవ్వాలంటే పదివేలు లంచం డిమాండ్ చేసినప్రిన్సిపాల్పదివేలు డిమాండ్ చేసి రెండువేలకు ఒప్పుకోవడంతో ఏసీబిని ఆశ్రయించిన టీచర్.టీచర్ వద్ద రెండు వేలు తీసుకుంటూ పట్టుబడ్డ ప్రిన్సిపాల్,అటెండర్ ను అరెస్టు చేసిన ఏసీబి డియస్పి రమేష్ బృందం.

# మహాకుంభ మేళాలో అగ్ని ప్రమాదం

## పరుగులు తీసిన భక్తులు..!

**టీ మీడియా,జనవరి19, ప్రయాగ్‌రాజ్:**



ఉత్తరప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా జరుగుతున్న ప్రాంతంలో ఆదివారం అగ్ని ప్రమాదం సంభవించింది. సాధువుల కోసం వేసిన టెంట్లలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దాంతో సంఘటనా స్థలం మొత్తం భారీగా పొగ కమ్మేసింది. మంటలు ఎగిసిపడడంతో భక్తులు దూరంగా వెళ్లిపోయారు. అయితే, ప్రమాదానికి గల కారణాలు తెలియాలేదు. సంఘటనా స్థలంలో ఫైర్ ఇంజిన్లను మోహరించి మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.ఇదిలా ఉండగా.. యూపీ ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. ఆదివారం ఉదయం 8 గంటల వరకు 1.7 మిలియన్లకుపైగా భక్తులు మహాకుంభ మేళాకు హాజరయ్యారు. ఏడో రోజు 1.7 మిలియన్ల మందికిపైగా త్రివేణి సంగమంలో పవిత్ర స్నానాలు చేసినట్లు యూపీ ప్రభుత్వం పేర్కొంది. జనవరి 18 నాటికి మహా కుంభమేళా సందర్భంగా సంగం త్రివేణిలో 77.2 మిలియన్లకుపైగా యాత్రికులు స్నానాలు చేసినట్లు పేర్కొంది. ఆదివారం తెల్లవారుజామున దట్టమైన పొగమంచు కమ్మేసినా.. భక్తులు భారీగా తరలివచ్చి స్నానాలు ఆచరించారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులను లెక్క చేయకుండా తరలివస్తున్నారు. మహా కుంభమేళా జనవరి 13న ప్రారంభం కాగా.. ఫిబ్రవరి 26 వరకు కొనసాగనున్నది.

# అర్హత గల ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు

## తెలంగాణ సర్కార్ కీలక ప్రకటన




**టి మీడియా, జనవరి 19, హైదరాబాద్ బ్యూరో:** తెలంగాణలో జనవరి 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ మొదలవుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎలాంటి షరతులు లేకుండా ఎకరానికి రూ.12 వేలు ఇవ్వబోతున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఏడాదికి రూ.12 వేలు ఇవ్వనున్నట్లు భట్టి చెప్పారు. ఖమ్మం జిల్లా బనిగండ్లపాడులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. గ్రామంలో రూ.1.56 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అగ్రికల్చర్ కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించిన గోదాములను డిప్యూటీ సీఎం ప్రారంభించారు. పలు సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు ఇస్తామని.. ఇంకా ఏ లిస్ట్ తయారు కాలేదని.. ప్రజలు అపోహలు పడవద్దని గ్రామ సభలోనే అర్హులను ఎంపిక చేస్తారని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.ఇటు మంత్రి జూపల్లి కృష్ణారావు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఆహార భద్రత రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలపై ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, డాక్టర్ భూపతి రెడ్డి, లక్ష్మీకాంత్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, పైడి రాకేష్ రెడ్డి, వెంకటరమణా రెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు పథకాలకు సంబంధించి సన్నద్ధతను కలెక్టర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రి జూపల్లికి వివరించారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు అధికారులు గ్రామస్థాయి పరిశీలన చేయాలని, రైతు భరోసాలో గతంలో జరిగిన పొరపాట్లు జరగకుండా చూస్తున్నామని, వ్యవసాయ యోగ్యం కాని భూములకు భరోసా ఇవ్వడం లేదని మంత్రి అన్నారు. అధికారులు జాగ్రత్తగా అర్హులను గుర్తించాలని, అర్హులకు అన్యాయం చేయాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. రేషన్ కార్డులు అందరికీ రావడం లేదనేది అపోహ మాత్రమేనని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అన్నారు మంత్రి జూపల్లి. అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని ప్రకటించారు.ఇందిరమ్మ ఇళ్ళలో పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. రేషన్ కార్డుల్లో అనేక అభ్యంతరాలున్నాయని, వచ్చిన దరఖాస్తుల్లో 20 శాతం మాత్రమే కొత్త కార్డులు ఇస్తామని అంటున్నారని దీన్ని సవరించాలని సూచించారు. బీజేపీ ఎమ్మెల్యేలు కూడా కొత్తగా ప్రారంభించే ప్రభుత్వ పథకాల అమలు పై పలు సూచనలు చేశారు.